
# గెలుపే ధ్యేయంగా ముందుకు సాగాలి


రాజగృహలో పుట్ట మధూకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న బీజేపీ నాయకుడు దుర్గం తిరుపతి

- సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి..
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

మంథని/మహదేవపూర్/కాటారం/మహాముత్తాం, నవంబర్ 6: బీఆర్ఎస్ గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కార్యకర్తలను సూచించారు. బీజేపీ జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతితో పాటు 100 మంది అనుచరులు, భూపాలపల్లి జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా పిలుమరి రమణాకర్ 50 మంది కార్యకర్తలతో, నేతకాని సంఘం మహదేవపూర్ మండలాధ్యక్షుడు గోగుల నాగేందర్ ఆయన అనుచరులు 50 మంది, కాటారం మండల కేంద్రానికి చెందిన 30 మంది ముస్లింలు, మంథని మండలం నాగారం గ్రామానికి చెందిన 30 మంది కాంగ్రెస్ నాయకులు, ఖాన్‌సాయిపేటకు చెందిన 20 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, కాటారం, మహాముత్తారం మండలం యామన్‌పల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, రామగిరి మండలం వకీల్‌పల్లెకు చెందిన 30 మంది గ్రామస్తులు, నవాబ్‌పేటకు చెందిన కాంగ్రెస్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు మేదరి బానయ్య, రాజలింగు, రామ్మూర్తి, సంపత్, రాకేశ్ , ముత్తారం మండలం నుంచి పెయ్యాల సాయికిరణ్, అనిల్ తేజ, అశోక్, రాజ్ కుమార్, కిరణ్, అరవింద్, మధుకర్, కుమార్, ప్రశాంత్, చందు మంథనిలోని రాజగృహలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వీరందరికీ మధూకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలన్నీ అభివృద్ధి పథంలో ముందుకెళ్తున్నా యన్నారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి, అందిన సంక్షేమ పథకాలపై ప్రజలకు మరింత వివరించాలన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు జక్కు రాకేశ్, కొత్త శ్రీనివాస్, తగరం శంకర్‌లాల్, ఎగోలపు శంకర్‌గౌడ్, బీఆర్ఎస్ ముత్తారం మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుదాడి రవీందర్‌రావు, ఆరెపల్లి కుమార్, సెగ్గెం రాజేశ్, అలువోజు రవీందర్, అమ్ము దేవేందర్ పాల్గొన్నారు.


బీఆర్ఎస్‌లో చేరుతున్న వకీల్‌పల్లె గ్రామస్తులకు కండువాలు కప్పుతున్న పుట్ట మధూకర్


మాట్లాడుతున్న మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు

# రాజకీయంగా చైతన్యం కావాలి

- మున్నూరుకాపులు ఒక్కటైతే అడ్డే ఉండదు
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

మల్హార్, నవంబర్ 6 : మున్నూరు కాపులు రాజకీయంగా మరింత చైతన్యం కావాలని, ఇప్పటికైనా ఏకతాటిపైకి రావడం హర్షనీయమని మంథని బీఆర్స్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. మల్హార్ మండలం తాడిచర్లలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు అర్ని సత్యనారాయణ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పుట్ట మధూకర్ మాట్లాడారు. ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న మున్నూరు కాపులు ఒక్కటైతే అడ్డే ఉండదన్నారు. మంథని నియోజకవర్గంలో బీసీ బిడ్డగా ఈ స్థాయికి ఎదిగితే కాంగ్రెస్సోళ్లు తతను రాజకీయ సమాధి చేసేందుకు అనేక కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. మనలో చైతన్యం వచ్చిందని, ఒక్కతాటిపైకి వచ్చామని గ్రహించి ఓడిపోతామనే తెలిసి కాంగ్రెస్ నాయకులు నోట్ల సంచులతో తిరుగుతున్నారని, డబ్బులపైనే ఆధారపడ్డారంటే వాళ్లు ఓటమిని అంగీకరించినట్లేనని విమర్శించారు. తన తల్లి పేరిట ట్రస్టు ఏర్పాటు చేసి సేవలందిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తనను ఆదరించి ఆశ్వీరదించాలని కోరారు. మున్నూరు కాపు భూపాలపల్లి జిల్లా ఆధ్యక్షుడు పెండల్ సంపత్, పెద్దపల్లి జిల్లాఆధ్యక్షుడు మల్క రామస్వామి, నియోజకవర్గ కన్వీ నర్ ఆకుల కిరణ్, యుజన విభాగం జిల్లాకార్యదర్శి మెతుకు సమ్మయ్య పటేల్, మండల అధ్యక్షుడు బద్రపు సమ్మయ్య, సింగిల్‌విండో డైరెక్టర్, సుంకు రాము తతొగరి శ్రీను, పగడాల నారాయణ, గ్రామశాఖల అధ్యక్షులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో జోరుగా ప్రచారం


ప్రచారం చేస్తున్న నాయకులు

మంథని రూరల్, నవంబర్5: ఎన్నికల ప్రచారాన్ని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు జోరుగా సాగిసుస్తున్నారు. మండలంలోని 34 పంచాయతీల్లో గులాబీ శ్రేణులు ఇంటింటికీ వెళ్తూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించడంతో పాటు సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. సూరయ్యపల్లిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్, దుబ్బపల్లి, చిల్లపల్లి, సిరిపురంలో పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, నెల్లిపల్లి, ఖానాపూర్‌లో జడ్పీటీసీ తగరం సుమలతశంకర్‌లాల్, గోపాల్‌పూర్, పుట్టపాక, అక్కెపల్లిలో ఆకుల కిరణ్, మల్లెపల్లిలో ఏఎంసీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, ఆరెంద,మల్లారం, వెంకటాపూర్‌లో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్ యాదవ్ ఎన్నికల ప్రచారం చేశారు. స్థానికంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా శ్రేయస్సు కోసం పరితపించే పుట్ట మధూకర్ ఓటు వేసి గెలిపించాలని కోరారు. సర్పంచ్‌లు భీముని పుష్ప వెంకటస్వామి, ఎర్రవెల్లి నరేశ్ రావు, దండె ప్రసాద్, పుట్ట వెంకటమ్మరామన్న, కెక్కర్ల సునీత, రొడ్డ మమత శ్రీనివాస్, రాజయ్య, మాసిరెడ్డి శ్రీకళ జనార్దన్ రెడ్డి, ఎరుకల తిరుపతమ్మ రవి, ఎంపీటీసీ పెగడ శ్రీనివాస్, తొంబూరపు సుజాత తిరుపతి ఉన్నారు.

**ముత్తారంలో..**

ముత్తారం, నవంబర్ 6: మంథనిలో బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌దే విజయమని బీఆర్ఎస్ ధీమా వ్యక్తం చేశారు. సీతంపల్లిలో ఎంపీపీ జక్కుల ముత్తయ్య, దర్యాపూర్‌లో జడ్పీటీసీ చెల్కాల స్వర్ణలత అశోక్ కుమార్, కేశన్‌పల్లిలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గాధం స్రవంతి శ్రీనివాస్, ఎంపీటీసీలు రామగల్ల పోసాని, బియ్యని శ్యామల సదానందం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రామగల్ల మధుకర్, ఏఎంసీ డైరెక్టర్ కురాకుల ఓదెలు, గ్రామశాఖ అధ్యక్షులు కొంకటి మల్లయ్య, గాజుల శ్రీనివాస్, కురాకుల సమ్మయ్య, నాయకులు తాత బాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి


కమాన్‌పూర్ : మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు


రామగిరి : బీఆర్ఎస్‌లో చేరుతున్న బేగంపేట యువకులు

కమాన్‌పూర్, నవంబర్ 6: మంథని నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కానున్నారని, ప్రపజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం వారు మాట్లాడారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, కర్శకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. మండలంలోని పలు గ్రా మాల్లో ఆ పార్టీకి చెందిన వారికే మళ్లీ కండువాలు కప్పి చేర్చుకోవడం విడ్డురంగా ఉందని ఎద్దేవా చేశారు. మంథనిలో బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు గెలుపు ఖాయని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, ఎంపీపీ రాచకొండ లక్ష్మి, ఆర్‌బీఎస్ మండల అధ్యక్షుడు గడప కృష్ణమూర్తి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బోనాల వెంకటస్వామి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బొల్లపెల్లి శంకర్ గౌడ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, ఇనంగంటి రామారావు, సర్పంచ్‌లు నీలం సరిత, తాటికొండ శంకర్, కొండ వెంకటేశ్, మాజీ జడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ బాద్రపు మల్లేశ్, ఉప సర్పంచ్‌లు బొజ్జ రాజసాగర్, పోలుదాసరి సాయికుమార్, నాయకులు నీల రాజయ్య, పోలుదాసరి వినోద్, అబ్బిడి సంతోష్ రెడ్డి, నీలం శ్రీనివాస్, అనవేన లక్ష్మి రాజం, మేరుగు వెంకటేశ్వర్లు, సూద్దాల మూర్తి, బంగారు గట్టయ్య, తోట వీరయ్య, బొల్లపెల్లి లక్ష్మయ్య గౌడ్, కొండ రమేష్, రేగుల మొగిలి, దాసరి రాంచంద్రం, భూంపెల్లి మల్లేశ్, భీమయ్య, గొడిశెల స్వామి పాల్గొన్నారు.

**సీఎం సభను విజయవంతం చేయాలి**

రామగిరి, నవంబర్ 6 : మంథనిలో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శెంకేసి రవీందర్ కోరారు. బేగంపేటలో వివిధ పార్టీల నుంచి 20 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు మ్యాదరవేన కుమార్ యాదవ్, పీవీ. రావు, బుర్ర శంకర్ గౌడ్, మారగోని కుమారస్వామి, రాచకొండ లక్ష్మణ్, ఉదారి సదానందం,కుంట లక్ష్మీనారాయణ, కోండ్ర సంజీవ్ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మంథని/మంథని రూరల్, నవంబర్ 6: మంథని ఏఎంసీ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో, ఎక్లాస్‌పూర్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ జిల్లా సహకార అధికారి శ్రీమాల సోమవారం ప్రారంభించారు మంథని ఏఎంసీకి వచ్చిన అదనపు కలెక్టర్, సహకార అధికారిని సీఈవో మామిడాల అశోకుమార్ సత్కరించారు. కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ డీఎం శ్రీకాంత్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రాజేంద్రప్రసాద్, ఆర్ఐ రాజిరెడ్డి, వ్యవసాయ అధికారి శ్రీకాంత్, సివిల్ సప్లై గోదాం అధికారి మీనాబాయి ఠాకూర్, ఏఎంసీ సెక్రటరీ సతీశ్, ఏఈవోలు శివకుమార్, అనూష, సిబ్బంది, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

మంథని, నవంబర్ 6: రాష్ట్ర స్థాయి పోటీలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యార్థులు ఎంపికైనట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్య నిర్వాహక కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్ తెలిపారు. మంథని ప్రభుత్వ కళాశాల క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్–14, అండర్–17, అండర్–19 బాల బాలికలకు ఎంపిక పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఉష, హెచ్ఎం సురేశ్, ఎస్‌జీఎఫ్ మంథని జోన్ కార్యదర్శి మాధురి, టెన్నిస్ అసోసియేషన్ సభ్యులు సుంకరి జగదీశ్వర్, బొజ్జ విజయకుమార్, అట్టెం రాజు, సీనియర్ క్రీడాకారులు పోలు కృష్ణ, పోతరవేన వినోద్, కనుకుంట్ల స్వామి పాల్గొన్నారు.